

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు
నంద్యాల
సోమవారం। 08 డిసెంబరు 2025 పేజీలు 8


- దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి
- కోడుమూరులో ఘనంగా హిందూ మహా సమ్మేళనం వేడుకలు

**కోడుమూరు,మేజర్‌న్యూస్ :** దేవాలయాలు ఎక్కడ ఉన్న నిత్యం సౌమంగళ్యంగా విరాజిల్లుతుంటాయని, దేవాలయాలకు ఎలాంటి మైల ఉండదని కావున దేవాలయాల అభివృద్ధికి ప్రతి భారతీయుడు తమవంతుగా సహాయ పడాలని శ్రీ త్రిదండి అష్టాక్షరి రామానుజ జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వాములు పేర్కొన్నారు. కోడుమూరులో ఆదివారం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థాన చైర్మన్ ఎద్దుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ మహా సమ్మేళనం నిర్వహించారు.

మిగతా 2లో

### దేవాలయాలు నిత్యం సౌమంగళ్యంగా
# విరాజిల్లుతుంటాయి


హిందూ మహా సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆదిత్య పరాశ్రీ స్వామి

### ద్విచక్ర వాహనదారులు బయటికొచ్చేటప్పుడు
# డబ్బుతో రండి..!

- లేదంటే మీ వాహనాలు పోలీసుల చేతుల్లోకి..!!

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనదారులారా ఇంటి నుండి బయటకు వస్తే రూ.1000ల నుండి రూ.10వేలు వరకు జేబులో పెట్టుకోవాలని లేదంటే మీ వాహనాలు సీజ్ అయ్యే అవకాశం ఉంది. దీనిపై నేటి దినపత్రిక సూర్య అందిస్తున్న ప్రత్యేక కథనం. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైవేలపై వెళ్లే వారు హెల్మెట్లు పెట్టుకుని వాహనాలు నడపాల్సి ఉంటుంది. అదేవిధంగా మద్యం సేవించకుండా వాహనాలు నడపాలన్నది ప్రభుత్వ నిబంధన. అయితే నగరంలోని ట్రాఫిక్ పోలీసులు మాత్రంలో ద్విచక్రవాహనదారు లు కనిపిస్తే చాలు చలానాలు వేసి

మిగతా 2లో



రాంగ్ రూట్‌లో వెళ్లే వారికి తెలియకుండా ఫోటో తీసి ఫైన్లు వేస్తున్న దృశ్యం(ఫైల్‌ఫోటోలు)


కౌన్సిలింగ్ పేరుతో జరిమానాలు విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు (ఫైల్‌ఫోటో)

# మాకు న్యాయం చేయకున్నా పర్వాలేదు..అన్యాయం చెయ్యొద్దు..


తమ వద్దనున్న డాక్యుమెంట్లను చూపుతున్న రైతులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మాకు న్యాయం చేయకపోయినా పర్వాలేదు..అన్యాయం చేయొద్దండి మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అని ఉప్పలపాడు గ్రామ రైతులు గుంపుల పుల్లయ్య రాముడు, ప్రభాకర్ బాష, లక్ష్మీదేవి, ప్రభావతి, సుంకులమ్మ, అనంతమ్మ స్వామక్క, లక్ష్మి, మద్దమ్మ, బడేబీలు అన్నారు. ఆదివారం ఓర్వకల్లులోని రెడ్డి దాబా సమీపంలో విలేకర్లతో వారు మాట్లాడుతూ పాలకొలను గ్రామ సర్వేనంబర్ 232లో మా పూర్వికులు గత 55సం॥ల

మిగతా 2లో

### సీఎం చంద్రబాబును కలిసిన
# ఉపాధి హామీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న జూనియర్ఇంజనీర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘాల ప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడును మంగళగిరిలోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు తమ ప్రధాన సమస్యలైన

మిగతా 2లో


బిర్రు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎంకు వినతిపత్రం అందచేస్తున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

### ఇసుక తోడేస్తున్న
# గుంటనక్కలు..!!

- అక్రమంగా రవాణా అవుతున్న ఇసుక ..
- స్పందించిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు
- చిన్నకడబూరులో ఇసుక డంపింగ్ యార్డు
- ప్రభుత్వా దాయానికి గండికొడుతున్న అధికార పార్టీ నాయకులు...
- ట్రిప్పు ఇసుక ధర రూ3,500 నుండిరూ5,500వేలు..
- అడుగంటి పోతున్న భూగర్భ జలాలు..
- ఇసుక అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఇసుకాసురులు..



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామానికి సమీపంలో ఉన్న వంక వాగు ల్లోఉన్న ఇసుకను యధేచ్ఛగా రవాణా చేస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అధే గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన చోట నాయకులు జెసిబిలతో

మిగతా 2లో

సూర్య



# ద్విచక్ర వాహనదారులు బయటికొచ్చేటప్పుడు డబ్బుతో రండి..!

(మొదటి పేజీ తరువాయి)

జేబులు గుల్ల చేయడమే కాకుండ వాహనాలు సీజ్ చేసి ఇబ్బందుల కు గురి చేస్తుండడంతో ప్రజలు పోలీసులతో వాగ్వివాదానికి దిగుతున్నారు. గత రెండు నెలల క్రితం కావేరి ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాద ఘటన జరిగినప్పటి నుండి ద్విచక్రవాహనదారుడి ద్వారానే ప్రమాదాలు జరుగుతున్నాయనే ఉద్దేశ్యంతో పోలీసులు దానిని సాకుగా చూపిస్తూ ఎక్కడబడితే అక్కడ ట్రాఫిక్ పోలీసులు రోడ్లపై ఓ పక్క కౌన్సిలింగ్ ఇస్తూనే మరోపక్క వేలకు వేలు హెల్మెట్ లేదని రూ.1000లు పైన , మద్యం సేవించి వాహనం నడుపుతున్నాడని రూ.10వేలు, అన్నీ ఉన్నా ఏదో ఒకటి లేదని రూ.130లు ఇష్టానుసాసరంగా జరిమానాలు విధిస్తూ ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారు. దీనిపై గత మూడురోజులుగా ప్రజలు పెద్ద ఎత్తున తిరగబడుతున్నా మాకు సంబంధం లేన్నట్లుగా ట్రాఫిక్ పోలీసులు వ్యవహరిస్తూ జరిమానాలు విధించడంతో ద్విచక్రవాహనదారులు బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీసులు కూడళ్ల వద్ద సిగ్నల్స్‌ను సక్రమంగా పనిచేసే విధంగా చేయడమే కాకుండ రోడ్డు బాగోలేని చోట ప్రత్యేకక పోలీస్‌ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చేయాల్సిన పోలీసులు అలాంటివేమీ పట్టించుకోవడం లేదు.



బళ్ళారి చౌరస్తాలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం చైనా వాల్స్ ఏర్పాటు చేసిన దృశ్యం



బళ్ళారి చౌరస్తాలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం చైనా వాల్స్ ఏర్పాటు చేసిన దృశ్యం

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పేరుతో రోడ్లపై చైనా వాల్స్ :** గతంలో ఎన్నడూ లేని విధంగా నగరంలో రోడ్లు బాగున్నచోట జాతీయ రహదారి మాదిరిగా నాలుగు లైన్లు, ఆరు లైన్లు మాదిరిగా చైనా వాల్స్ కట్టినట్లు కట్టి వాహనదారులు ఎటూ వెళ్లలేని పరిస్థితి కల్పిస్తున్నారు. నగరంలో బళ్లారి చౌరస్తా, బిర్లా కాంపౌండ్, కిడ్స్ వరల్డ్ నుండి వన్ టౌన్ రోడ్డు వరకు, అమ్మ హాస్పిటల్, కలెక్టరేట్, బంగారుపేట తదితర ప్రాంతాల్లో జరిమానాలు విధించడానికి డివైడర్లను ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఇరుకు రోడ్లలో గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం కలిగినా దానిని పట్టించుకునేనాథుడే లేడు. నగరంలో దాదాపు 80దాకా సర్కిళ్లు ఉన్నా ఆ సర్కిళ్లకు పోలీసులు కనబడకపోవడం విశేషం. ఒకవేళ ఉన్నా పాయింట్ వద్ద ఉండకుండా పక్కన కూర్చోని రాంగ్ రూట్‌లో వెళ్లే వారి ఫోటోలో కొట్టి వారికి తెలియకుండానే జరిమానాలు వేయడం లాంటివి చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించకపోతే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. జరిమానాలు విధించడంతో నగరంలోని స్థానిక కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు తమ వారిని విడిపించుకునేందుకు తలనొప్పులు ఎదుర్కొంటున్నారు.

# దేవాలయాలు నిత్యం సౌమంగళ్యంగా విరాజిల్లుతుంటాయి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జీయర్ స్వాములు మాట్లాడుతూ కోడుమూరులో నిర్మితమవుతున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థానం పునర్నిర్మాణం అత్యంత వైభవంగా జరుగుతుందని ప్రశంసించారు. దేవాలయాల నిర్మాణానికి ప్రతి హిందువు తమవంతు సహాయం చేసి దేవాలయాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడు స్వయం సేవకులు అని దేశానికి ప్రతిఒక్కరు సేవ చేయాలని పిలుపునిచ్చారు. భగవద్గీతను ప్రతిఒక్కరు పాటించాలని, గీతలో ఉపదేశించినట్లు ప్రతిఒక్కరు ధర్మాన్ని కాపాడాలని అదే మిమ్మల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. పూజల కంటే ధర్మాన్ని పాటించడమే ముఖ్యమని పేర్కొన్నారు. వృద్ధాశ్రమాలు లేని సమాజాన్ని చూడాల న్నదే తమ ఆకాంక్ష అని తల్లిదండ్రులకు సేవ చేయలేని సమాజం వ్యర్థమన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు మాజీ సర్పంచ్‌లు సిబి లత, కెవి రాంబాబు, కె హేమాద్రి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు కెఈ హేమలత, వైసిపి కోడుమూరు ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్, కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల చైర్మన్ కెవి సుబ్బారెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖ్ శ్రీనివాసరెడ్డి, శ్రీ లలితా పీఠం మేడా సుబ్రమణ్యం, విహెచ్‌పి సభ్యులు సాయిరెడ్డి, నాగరాజు, సూర్య రెడ్డి, సత్యరెడ్డి, ఆర్ఎస్ఎస్ సభ్యులు నర్రా నాగేశ్వరరావు, విఠల్, వర్కూరు సోమప్ప, ఈరన్న, మహేంద్ర, హరికృష్ణ, శ్రీధర్, శివకృష్ణ, పాలకుర్తి వెంకటరాముడు, మధు, వీరన్న, విహెచ్‌పి సభ్యులు నాగేశ్వరరావు, కిరణ్, బుగుడ శ్రీనివాస్, నటరాజ్, కృష్ణ, గోపి, వర్కూరు నరేష్, వెంకట రామయ్య చారి, శీను, శ్రీనివాసులు, కోనప్ప, హైందవశక్తి సభ్యులు సల్వాడి, సురేంద్ర పాల్గొన్నారు.

**కోడుమూరులో భారీ ర్యాలీ :** హిందూ సమ్మేళనం మహా పాదయాత్రగా పాత బస్టాండ్‌లోని శ్రీరాముల వారి దేవాలయం నుండి వై జంక్షన్ మీదుగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భారీ ఎత్తున



భారీగా హాజరైన హిందువులు

హిందువులు పాల్గొన్నారు. ర్యాలీలో జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు.

**జీయర్ స్వాముల ఆశీర్వాదం పొందిన డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య :** హిందూ సమ్మేళనానికి ముఖ్యఅతిథులుగా హాజరైన త్రిదండి అష్టాక్ష రి రామానుజ జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వాముల నుంచి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆశీర్వాదం పొం దారు. కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి మహాసమ్మేళనం పాదయాత్ర లో పాల్గొని అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు.



పీఠాధిపతుల ఆశీర్వాదం పొందుతున్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

# ఎస్‌టి జాబితాలోకి ఇతర కులస్తులను చేరిస్తే అడ్డుకుంటాం




మాట్లాడుతున్న కైలాష్ నాయక్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** అభివృద్ధిలో ముందున్న ఇతర కులాల ను ఎస్‌టి జాబితాలోకి చేర్చరాదని అలా చేరిస్తే అడ్డుకుంటామని గోర్ బంజారా రాష్ట్ర నాయకులు కైలాష్ నాయక్ తెలిపారు. ఆదివా రం నగరంలోని గోర్ బంజారా జేఏసి నాయకులు సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యా ర్థులకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి కులంలోకి రాయలసీమ జిల్లాల్లో ఎంతో అభివృద్ధి చెంది రాజకీ యంగా పదవులు అనుభవిస్తున్న వారిని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎస్‌టి జాబితాలో చేర్చితే ఒప్పుకోమన్నారు. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బద్దు నాయక్, నాగరాజు నాయక్, డాక్టర్ రంగనాయక్, సీమ కృష్ణ, సోమ్లు నాయక్, సేవాలాల్ నాయక్, జైరాం నాయక్ పాల్గొన్నారు.

# ఇసుక తోడేస్తున్న గుంటనక్కలు..!!

(మొదటి పేజీ తరువాయి)

ఇసుకనుఅడ్డగోలుగా తవ్వి నిల్వలు చేసుకుంటు రాత్రికి రాత్రి ట్రాక్టర్లు ద్వారా ఇతర గ్రామాలకు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీ కి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఇసుకను పెద్దకడబూరుమండల కేంద్రంలోని స్థానిక తహశీల్దారు కార్యాలయం పోలీసుస్టేషన్ ముందేనుండే ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న అటు పోలీసులు. ఇటు రెవెన్యూ. మైనింగ్ అధికారులు. చూసి చూడనట్లుగా వ్యవహరిస్తు న్నారనే విమర్శలున్నాయి అంతేకాకుండా .అలాగే అధికారులు కూడా స్పందించిడం లేదని అంటున్నారు. అలాగే గ్రామానికి సమీపంలో ఇసుక డంపింగ్ యార్డులున్న అధికారులుతనిఖీలు చేయకుండా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా ఇసుక ఒకట్రిప్పుధర రూ3.500నుండి రూ.5వేలుకు పైగా విక్రయిస్తున్నారు. అలాగే ఇసుక తవ్వకాలు వల్ల పంట పోలాల్లోను వేసిన బోర్లలో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతున్నాయి. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుకాసురులపైదాడులు నిర్వహించాలని కోరుతున్నారు.

## మాకు న్యాయం చేయకున్నా పర్వాలేదు..అన్యాయం చెయ్యొద్దు..!

(మొదటి పేజీ తరువాయి)

నుండి సాగు చేసుకుంటున్నామని అప్పట్లోనే మాకు పట్టాలు కూడా ప్రభుత్వం తరపున ఇచ్చారని, 2014లో డిఆర్‌డిఓకు భూములు వెళ్లగా పట్టాదారులకు వెంటనే డబ్బులు మంజూరయ్యాయని, కల్టివేషన్‌లో లేరని మాకు డబ్బులు రాలేదని 2018లో 42989 హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందని అందుకు కోర్టు ఆదేశాల మేరకు మా 23మంది రైతులకు కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్‌లు మా రికార్డులను పరిశీలించి 23మందిని అర్హులుగా పంపడం జరిగిందని అందుకు మాకు రూ.5కోట్ల24లక్షలు మంజూరయ్యాయని కానీ గత నెల 11న జాయింట్ కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మేము నిజమైన రైతులము కాదని పిటిషన్ ఇచ్చారని దీంతో మాకు రావాల్సిన డబ్బులు రాకుండా ఆగిపోయాయని అయ్యా కాటసాని రాంభూపాల్ రెడ్డి మేము కూడా మీ నియోజకవర్గలలో గతంలో మీకు ఓట్లు వేసినా వారమే కానీ మేము అర్హులమైనా రైతులమని మీరు అనర్హ రైతులు అనడం ఎంతవరకు కరెక్ట్ అని మేము అర్హులము కాదు అంటున్నారు..మా దగ్గర ఉన్న డాక్యుమెంట్లు వెరిఫై చేయించండి మేము నిజమైన రైతులు కాకపోతే మాకు ఒక్క రూపాయి కూడా వద్దని మేము నిజమైన రైతులమైతే మీరు రాజకీయాల నుండి తప్పుకుంటారా అని అన్నారు. ఈ కార్యక్రమంలో 23మంది రైతులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఉపాధి హామీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగ భద్రత, వేతన పెంపుతో పాటు పలు సేవా సంబంధిత అంశాలపై ముఖ్యమంత్రికి వివరించారు. సమస్యలపై సమగ్రంగా స్పందించిన సిఎం చంద్రబాబునాయుడు అన్ని పరిశీలించి త్వరితగతిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇంజనీర్స్ అసోసియేషన్, టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్, కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రెడ్డప్ప, తిరుమలేష్, చలపతి, ఈశ్వరరావు, అరుణ, రవి, చిన్న నాగన్న, రామాంజనేయులు, కిషోర్, రామకృష్ణ, సతీష్, చిన్న వీరయ్య పాల్గొన్నారు.

# ఒరిగిన విద్యుత్ స్తంభం

**:- పొంచి ఉన్న ప్రమాదం**

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** నగర శివారులోని బి తాండ్రపాడు గ్రామ చివరలో ఉన్న నన్నూరుకు వెళ్లే రహదారి నుంచి పోలీస్ కాలనీలో ఓ విద్యుత్ స్థంభం ఓ పక్కకు ఒరిగిపోయింది. ఒరిగిన విద్యుత్ స్థంబం వలన ప్రమాదం పొంచి ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ కాలనీతో పాటు ఎంఎస్ఎస్ బాలాజీ వెంచర్‌లో నివసిస్తున్న ప్రజలకు విద్యుత్ లైన్ల ద్వారా విద్యుత్ సరఫరా అవుతుంది. ఒరిగిన విద్యుత్ స్థంభం కిందకు పడిపోతే పోలీస్ కాలనీ, ఎంఎస్ఎస్ బాలాజీ కాలనీల్లో నివసించే ప్రజలు చీకట్లో ఉండవలసి వస్తుంది. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి ఒరిగిన విద్యుత్ స్థంభాన్ని సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు డయల్ యువ ఏపిఎస్పీడిసిఎల్ సిఎండి

**కర్నూలు జడ్‌పి, మేజర్‌న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంలల వరకు డయల్ యువర్ ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమ య్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుండి వినియోగదారులు మొబైల్ నంబరు 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ సదావకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసులు రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని పోలీసులు సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నిరంతరం మీపై నిఘా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం : సీఐ మురళీధర్ రెడ్డి

**చాగలమర్రి: మేజర్ న్యూస్ :** ప్రతి మనిషికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఎంతో అవసరమని ఆళ్లగడ్డ రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని ముత్యాలపాడు ఎస్ పిజి చర్చి 133వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 10.00 గంటలకు వాలీబాల్, సాయంత్రం 7.00 గంటలకు షటిల్ పోటీలను సంఘ కాపరి, పెద్ద మనుషులు కన్వీనర్ ఆధ్వర్యంలో వాలీబాల్ షటిల్ ఆటల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవ.జి.వి. చంద్రశేఖర్, అధ్యక్షతన ఆళ్ళగడ్డ రూరల్ సి.ఐ. డి. మురళీధర్రెడ్డి ఈ ఆటల పోటీలను ప్రారంభించారు. వాలీబాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30,000ల నగదు బహుమతిని దాతలు విక్టర్ దేవదానం(బిఎస్ఎఫ్), బేతం ఓబన్న ఎస్ఐ వల్లూరు, ఇయన్ జె కెనడి ఎస్ఐ. వీర ప్రతాప్ ఎస్ఐ. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లుకు రూ.15,000ల నగదు బహుమతిని దాతలు కడపకు చెందిన ఎం. శేఖరయ్య,జి.ఐజయ్య,దండు షంతోష్ కుమార్లు అందజేశారు. అదే విధంగా షటిల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5000లు, ద్వితీయ బహుమతి రూ.3,000లు, తృతీయ బహుమతి రూ.2,000ల నగదును ఎసిపిజి చర్చి కమిటి వారు అందజేశారు. వాలీబాల్ అడే జట్టుకు ఎంట్రీ ఫీజు రూ.1000లు, 8 జట్లు



ఈ పోటీల్లో పాల్గొనడం జరిగింది. షటీల్కు పాల్గొనే జట్టుకు రూ.200లు ఎంట్రీ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వారు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే జట్ల సభ్యులకు భోజన వసతిని కల్పించారు వాలీబాల్ను జట్టు వారే తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఇండ్ల లక్ష్మిరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి సంఘ కాపరి ప్రసన్నకుమార్, సంఘ పెద్దలు సంగీతరావు, సువార్తయ్య, దైవాదినం, దావీదు, ఏలియా విజయభాస్కర్, విజయ్ కుమార్, క్రిస్టఫర్, సల్మాన్ దైవా దినం, ప్రసాద్ ఇతరులు ప్రకాష్ రావు పాల్గొన్నారు ఈ ఆటల పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ నందు నిర్వహించడం జరిగింది.

# వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

**రాష్ట్ర ఎన్జీవో సహా అధ్యక్షులు వి .దస్తగిరి రెడ్డి**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఇటీవల రాష్ట్రంలో పలనాడు జిల్లాలోని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బందిని సస్పెండ్ చేయడం జరిగిందనీ వారిపై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని రాష్ట్ర ఎన్జీవో సంఘం సహా అధ్యక్షులు వి దస్తగిరి రెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఎన్జీవో భవనంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెల్త్ కమిషనర్ ఈనెల 3 న సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గణపవరాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందిని సస్పెండ్ చేయవలసినదిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వారికి సూచించి మొత్తం 12 మంది సిబ్బందిని సస్పెన్షన్ చేశారన్నారు. కానీ ఆరోజు మొత్తం ఉద్యోగుల్లో 9మంది ఉద్యోగులు ఉదయం తొమ్మిది నుంచి నాలుగు గంటల వరకు విధులకు హాజరయ్యారన్నారు. మిగతా ముగ్గురు ఉద్యోగులు ఒకరు చైల్డ్ కేరు లీవ్ లోను మరియు ఇద్దరూ ముందస్తు అనుమతితో సెలవులోనూ ఉన్నారన్నారు. ఈవిషయాలన్నీ గమనించకుండా, ఎటువంటి విచారణ చేయకుండా 12 మంది సిబ్బందిని (సెలవులో ఉన్న సిబ్బందిని కూడా) సస్పెన్షన్ చేయడం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా రాష్ట్ర ఎన్జీవో అధ్యక్షులు దస్తగిరి రెడ్డి అభివర్ణించారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బందిని సస్పెన్షన్ చేయడం రాష్ట్ర వైద్య శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, సిబ్బంది భర్తీ చేయకుండా 24 గంటల ఆసుపత్రిని నిర్వహించడం ఎలానో రాష్ట్ర అధికారులు తెలియచేయాలఅన్నారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీలను భర్తీ చేయకుండా, ఉన్న సిబ్బందికి పని భారం పెంచుతూ మరియు వారిని సస్పెన్షన్ కి గురి చేయడం భావ్యం కాదన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధ్యక్షులు సాగర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, ఈ సస్పెన్షన్ను ఎత్తివేయిస్తామని హామీ ఇచ్చారని హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో తాలూకా అధ్యక్షులు ఐ.నాగార్జున రెడ్డి, సెక్రటరీ బాలస్వామి, ట్రెజరర్ శివచంద్రారెడ్డి, మరియు కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణలో విద్యుత్ అధికారులు సహకరించాలి

**– విద్యుత్ అధికారులతో సమావేశమైన అటవీ శాఖ అధికారులు**

**ఆత్మకూరు, మేజర్న్యూస్:** నల్లమల అటవీ పమీప గ్రామాల్లో వేటగాళ్లు వన్యప్రాణులను వేటాడేందుకు అక్రమంత్ విద్యుత్ కనెక్షన్లను ఏర్పాలు చేసుకుంటున్నారని, వాటిని అరికట్టి వన్యప్రాణుల సంరక్షణకు విద్యుత్ శాఖ అధికారులు సహకరించాలని అటవీ శాఖ డిప్యూటి డైరెక్టర్ విఘ్నేష్ అప్పావు అన్నారు. ఆదివారం అటవీ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటి డైరెక్టర్మాట్లాడుతూ నాగార్జునసాగర్ –శ్రీశైలం టైగర్ ప్రాజెక్టు పరిధిలో వేటగాళ్లు జంతువులను వేటాడేందుకు అధికంగా



విద్యుత్ శాఖ, అటవీ శాఖ అధికారుల సమాశమైన దృశ్యం

విద్యుత్ను వినియోగిస్తున్నారని అన్నారు. రిజర్వు అటవీ ప్రాంత పర్యావరణ ప్రాముఖ్యత, అరణ్యాలు జీవ వైవిధ్యాన్ని, కాపాడడంలో, వన్యప్రాణి సంరక్షణ కోసం అటవీ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అటవీ సమీప గ్రామాల్లో, పంట పొలాల వద్ద వేటగాళ్లు అనధికారి విద్యుత్ లైన్లను ఏవిధంగా దుర్వినియోగం చేస్తున్నారో వివరించారు. అక్రమంగా ఏర్పాటు చేసుకొన్న విద్యుత్ కనెక్షన్ల వల్ల తీవ్ర ముప్పు వాటిల్లుతుందని అన్నారు. అటవీ జంతువుల వేటకు ఎక్కువగా విద్యుత్తను ఉపయోగిస్తున్నారని అన్నారు. అక్రమ విద్యుత్ కనెక్షన్లపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోని వన్యప్రాణులను వేటగాళ్ళ నుంచి కాపాడేందుకు నిరంతరం అటవీ శాఖ అధికారులతో సమన్వయం అవుతూ పనిచేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ, విద్యుత్ శా ఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** మృతి చెందిన నాగప్ప కుటుంబానికి ఆధైర్య పడొద్దు అండగా ఉంటామని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కురువ చిన్న నాగప్ప(30) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొన్న నియోజకవర్గ ఇంచార్జీ మాధవరం రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ఆయన సోదరుడు మాధవరం మాజీ సర్పంచ్ రఘునాథ్రెడ్డి గ్రామానికి చేరుకొని కురువ చిన్న నాగప్ప బౌతిక కాయంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మృతుడి కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10వేల నగదును అందజేశారు. మృతుడి కుటుంబానికి ఎల్లప్పుడు తోడుగా ఉంటామని ఆధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. టీడీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, హనుమం తు, గోపాల్, శేఖర్, రజాక్, బొజ్జప్ప, ఇజ్రాయిల్, నాగరాజు, అల్లింగ రవితోపాటు కార్యకర్తలు ఉన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న టీడీపీ నాయకులు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దతుంబళం గ్రామానికి చెందిన బారికి నల్లన్న మట్టి ఖర్చుల నిమిత్తం కాంట్రాక్టర్ బసవరాజు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం అనారోగ్యంతో ఉన్న విషయాన్ని తెలుసుకొన్న కాంట్రాక్టర్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఇందులో వైసీపీ నాయకులు మహ్మద్, అంజన్రెడ్డి, రామిరెడ్డి, మస్తాన్, హరిజన మౌలా ఉన్నారు.



ఆర్థిక సహాయం చేస్తున్న కాంట్రాక్టర్

# వాసవీ క్లబ్ నంద్యాల జిల్లా కార్యదర్శిగా సూర్య బల్లాని ఎన్నిక

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :**



వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ 2026 నంద్యాల జిల్లా కార్యదర్శిగా బేతంచెర్ల పట్టణానికి చెందిన సూర్య బల్లాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో జరిగిన డిస్కాను సమావేశంలో జిల్లా గవర్నర్ లింగం నాగ శైలజ, సూర్య బల్లానిని జిల్లా కార్యదర్శిగా ప్రకటించారు. బేతంచెర్ల పట్టణ ప్రజలు, ఆర్యవైశ్యులు సూర్య బల్లాని అభినందించారు. సమాజ అభివృద్ధికి తోడ్పాటు తమ వంతు సహాయ సహకారాలు చేస్తానని సూర్య బల్లాన్ని తెలిపారు.

# దురుగడ్డ రవీంద్రచారి దంపతులకు సన్మానం



రవీంద్ర చారి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ లోని శ్రీ శారద శిల్పకళామందిరం ఆవరణలో భవాని దీక్ష భక్త బృందం శ్రీ కాళికా మాత ఆలయ కమిటీ చైర్మన్ దురుగడ్డ రవీంద్రాచారి దంపతులను ఘనంగా సత్కరించారు. దీక్షలు స్వీకరించిన భవాని సంఘం ఆధ్వర్యంలో ఇటీవల చండీయాగం నిర్వహించడం జరిగింది. ఇందుకు భవానీలకు అన్ని విధాలుగా సహకరించిన శ్రీ కాళికామాత ఆలయ అధ్యక్షుడు అన్నదాత రవీంద్ర చార్లు దంపతులను భవానీలు శాలువా, పూలమాలతో సత్కరించారు.

# కేలో ఇండియా రాష్ట్ర స్థాయి ఉషూ పోటీలకు జిల్లా జట్టు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్న్యూస్ :** రాజమండ్రిలో ఈ నెల 8, 9వ తేదీల్లో జరిగే సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ రాష్ట్ర స్థాయి ఉషూ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు ఆదివారం డిఎస్ఏ ఔట్డోర్ స్టేడియంలో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉషూ సంఘం అధ్యక్షులు బిజినేపల్లి సందీప్ హాజరై మాట్లాడుతూ కేలో ఇండియా రాష్ట్ర స్థాయి ఉషూ పోటీల్లో పాల్గొనే విద్యార్థినులను అభినందిస్తూ చదువుతో పాటు ఉషూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని, జిల్లాకు పతకాలు తీసుకురావాలని అన్నారు. టీజీవి టీజీబి ఉషూ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మంత్రి టీజీ భరత్ నగరంలో స్పోర్ట్స్ డెవలప్ చేస్తున్నారన్నారు. అనంతరం దుస్తులను పంపిణీ చేశారు. జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ 70మంది విద్యార్థులు 6ఈవెంట్లలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి కృష్ణ, జి గీతాంజలి, మాస్టర్లు క్రాంతి, నాగేంద్ర పాల్గొన్నారు.




క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సందీప్

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి



రౌడీసీటర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** రౌడీషీటర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, నేరచరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# దొంగతనం కేసులో నిందితులు అరెస్టు

**వెలుగోడు, మేజర్న్యూస్ :** మండలంలోని అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన శివారెడ్డి సతీమణి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దొంగతనం కేసు నమోదు చేశారు. ఆదివారం వెలుగోడు ఎస్సై వివరాల మేరకు నాగమణి ఈ నెల 2వ తేదీన వెలుగోడులోని ఎస్బిఐ బ్యాంక్లో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు బంగారు ఆభరణాన్ని అపహరించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టి నిందితులను ఎన్ఎస్ఆర్ఎస్ డిగ్రీ కళాశాల వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లాకు చెందిన అన్నారెడ్డి లక్ష్మీ, మోట రిబ్క, మోట ప్రతాప్లను అదుపులోకి తీసుకుని దొంగలించిన ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆభరణం విలువ సుమారు రూ.2.25 లక్షలు ఉంటుందని తెలిపారు. దొంగతనానికి ఉపయోగించి ఏపి39 టిసి7374 నెంబరు గల ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచినట్లు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

# సగరుల ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడుతాం

-కర్నూలు జిల్లా సగర/ఉప్పర సంఘం అధ్యక్షుడు గోనబావి గోపాల్
-జిల్లా సగర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక


మాట్లాడుతున్న కర్నూలు జిల్లా సగర/ఉప్పర సంఘం అధ్యక్షుడు గోనబావి గోపాల్

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లాలో ఉన్న సగరుల ఆత్మగౌరవం కోసం కలిసికట్టుగా నిరంతరం పోరాడుతాం' అని నూతనంగా ఎన్నికైన కర్నూలు జిల్లా సగర (ఉప్పర) సంఘం అధ్యక్షుడు గోనబావి గోపాల్ అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో మాట్లాడారు. కర్నూలులోని బీసీ భవన్ లో ఆదివారం కర్నూలు జిల్లా సగర (ఉప్పర) సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సగర సంఘం డాక్టర్ గిడ్డయ్య, మాజీ అధ్యక్షులు దూదెకొండ రాముడు, సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర, చైతన్య పాఠశాలల ఆర్ఐ యు. రామాంజనేయులు హాజరయ్యారు. అనంతరం కర్నూలు జిల్లా ఉప్పర సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సగర (ఉప్పర) సంఘం జిల్లా అధ్యక్షుడుగా గోనబావి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యూకే. వీరేంద్ర, కోశాధికారిగా యు. రామాంజనేయులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సగరులందరూ ఏకతాటిపై వచ్చి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సగరుల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో చర్చించి అవసరమైతే పోరాటం చేసైనాసరే కలిసికట్టుగా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. దీనికి ప్రతి ఒక్కరి సహాయ సహకారం కావాలని కోరారు. అదేవిధంగా కర్నూలు నగరంలో భగీరథ విగ్రహం ఏర్పాటు చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న తులసి రెడ్డి, తదితరులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా కేంద్రం సమీపం లోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి, యువ నాయకుడు తాతిరెడ్డి మనీష్ రెడ్డిలు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం ఆలయంలో వెలిసిన మరకత లింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఆలయంలోని ఇతర దేవతామూర్తులను దర్శించుకుని పూజలు చేశారు. ఈ పూజల్లో సర్పంచు నారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గత మే నెలలో ఎస్.కొత్తపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రానున్న నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తులసి రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు సైతం చర్చించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో చైర్మెన్లకు పవర్ కట్

- చైర్మెన్లకు చెక్ పవర్ పునరుద్ధరించాలి
- మార్కెట్ యార్డు చైర్మెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గుంటుపల్లి హరిబాబు


రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన గంటుపల్లె హరిబాబు


హరిబాబును అభినందిస్తున్న దృశ్యం

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డు చైర్మెన్లకు పవర్ కట్ చేశారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చైర్మెన్లకు చెక్ పవర్‌ను పునరుద్ధరించాలని రాష్ట్ర అధ్యక్షులు గుంటుపల్లి హరిబాబు అన్నారు. మంగళగిరిలోని ఆర్‌ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం మార్కెట్ యార్డు చైర్మెన్ల సమావేశం జరిగింది. అంతకు ముందు వ్యవసాయ కమిషనర్ వైస్ చైర్మెన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, చైర్మెన్ల సదస్సులో పాల్గొన్నారు. అనంతరం జరిగిన చైర్మెన్ల సమావేశంలో హరిబాబును రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మెన్లకు బి గ్రేడ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. టిటిడిలో వారానికి ఒకరోజు ప్రకారం నెలకు నాలుగు సార్లు స్వామివారి దర్శనం సిఫారస్ అవకాశం కల్పించాలని కోరారు. ప్రముఖ దేవాలయాల్లో ప్రోటోకాల్ సౌకర్యం కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం రద్దు చేసిన లింక్ రోడ్లను పునరుద్ధరించాలని కోరారు. రైతు బంధు పథకం పునరుద్ధరణతోపాటు ఉల్లి, మిర్చి, మొక్క జొన్న తదితర పంటల ఉత్పత్తులను అరబెట్టడం, నిల్వ చేసుకోవడానికి గోదాములు, ఫ్లాట్ ఫామ్‌లను నిర్మించుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కమిటీ సమస్యలను పరిష్కరిస్తే మరింత ఉత్సాహంగా పని చేయడానికి అవకాశం లభిస్తుందన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల చైర్మెన్లు సదస్సుల్లో పాల్గొన్నారు. హరిబాబు ఏక గ్రీవంగా ఎన్నిక కావడంతో ఆయనను మార్కెట్ యార్డు చైర్మెన్లు ప్రత్యేకంగా అభినందించారు.

# మిట్ట కందాలలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

**పాములపాడు మేజర్ న్యూస్ :** గ్రామాలలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించనున్నట్లు ఎస్సై సురేష్ బాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మిట్ట కందల గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు భరోసా కల్పిస్తున్నట్లు తనిఖీలు చేపట్టామన్నారు. రౌడీషీటర్లు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఉంచడంలోభాగంగా ఇళ్లు, పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. తనిఖీలలో ధ్రువీకరణ పత్రాలు లేని 9,ద్విచక్ర వాహనాలు, 14 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నామన్నారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో నాటు సారా, గుట్కా వినియోగం వలన కలిగే అనర్థాలు వివరించారు. అక్రమ మద్యం జోలికి వెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమణ, శివప్రసాద్, పవన్, పాల్గొన్నారు.

# సైబర్ మోసాలకు గురి కాకండి: సీఐ సురేష్ కుమార్ రెడ్డి



**పాములపాడు, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పి మోసపోవద్దని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి గ్రామస్తులకు సూచించారు. ఆదివారం రాత్రి మండలంలోని వాడాల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు.చిన్న చిన్న విషయాలకు తగాదాలు పెట్టుకోవడం మంచిది కాదని, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదేనని సీఐ పేర్కొన్నారు. బాల్యవివాహాలు చట్టపరంగా నేరమని గుర్తుచేశారు. గ్రామాల్లో అక్రమంగా నాటుసారా, మద్యం విక్రయాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మహిళల పట్ల అసభ్య ప్రవర్తనను ఏమాత్రం సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. గ్రామసభలో ఎస్సై సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ మన అందరి బాధ్యత

-శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత ఎస్ సుధాకర్
-శ్రీ శాంతినికేతన్ సి.బి.ఎస్.ఈ పాఠశాలలో ఘనంగా క్లీన్ అండ్ గ్రీన్ డే" కార్యక్రమం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ప్రకృతి పరిరక్షణ మన అందరి బాధ్యత.శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత ఎస్ సుధాకర్ అన్నారు.పట్టణం లోని క్రాంతి నగర్ లో ఉన్న శ్రీ శాంతినికేతన్ సి.బి.ఎస్.ఈ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థుల చే "క్లీన్ అండ్ గ్రీన్ డే" ను చక్కగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు అన్నివిధాలా సహకరిస్తున్న ప్రకృతిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరమన్నారు. ప్రకృతి మనకు దేవుడిచ్చిన వరం అని, భూమిని ,నీటిని, గాలిని పరిరక్షించుకోవాలన్నారు. చెట్లు ప్రగతికి సోపానాలు కాబట్టి చెట్లు లేకుంటే వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయన్నారు ఫలితంగా పంటలు పండక, భూతాపం పెరిగి, భవిష్యత్తులో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అన్నారు, భూమిని, నీటిని, గాలిని కలుషితం చేయడం వల్ల భవిష్యత్తులో జరిగే విపత్తులు, పరిణామాలు తెలియజేస్తూ చిన్నారులకు అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, లఘునాటికల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన పద్ధతులను వివరించిన విధానం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎంతో ముప్పు కలుగుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఆదివారం స్థానిక ఎస్టీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టెట్ విషయంపై ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని టెట్ నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలని చట్ట సవరణ చేసే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని అన్నారు. 10 వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణ కొరకు విద్యాశాఖ నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో ఆదివారాలు మరియు పండుగ రోజులను మినహాయించాలని, గత సంవత్సరం 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో పబ్లిక్ హాలిడేస్ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా 100 రోజుల ప్రణాళికలో గణితమునకు తక్కువ సెషన్స్ కేటాయించారని తిరిగి ప్రణాళికను మార్పు చేయాలని అన్నారు. అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షులు రాము, జిల్లా కార్యదర్శులు రామకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**పాణ్యం, మేజర్‌న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని శిక్షణ ఎస్సై ధనుంజయ్ పేర్కొన్నారు. ఆదివారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ధనుంజయ్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



AP - TET

# APTET నోటిఫికేషన్-2025

**త్వరలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో డీఎస్సీకి అర్హత ఐన టెట్ పరీక్ష నోటిఫికేషన్ వెలువడింది. 2011కు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష రాయాల్సి రావటం, నూతనంగా డీఎస్సీకి ఆర్హత సాధించిన అభ్యర్థులు, గతంలో టెట్‌లో ఆర్హత సాధించలేక పోయిన అభ్యర్థులతో పాటు తమ స్కోరు మెరుగు పరచు కోవాలనుకునే వారికి ప్రస్తుత టెట్ నోటిఫికేషన్ ఓ సువర్ణావకాశం, ఈ నేపథ్యంలో టెట్ 2025పరీక్ష విధానం.. సిలబస్, అర్హత మార్కులు, తదితర వివరాలు తెలుసుకుందాం..**

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2025) విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 24 నుంచి ప్రారంభమైంది. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 23, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. సుప్రీంకోర్టు తీర్పుతో 2011కు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో నియమితులైన ఉపాధ్యాయు లందరూ టెట్ పరీక్ష రాయాల్సి ఉండటంతో నిరుద్యోగ అభ్యర్థులతో పాటు ఇన్ సర్వీస్ టీచర్లకు సైతం టెట్ రాసేందుకు అవకాశం కల్పించారు. టెట్ పరీక్ష డిసెంబర్ 10న రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ ఫలితాలు వచ్చే ఏడాది జనవరి 19న వెలువడనున్నాయి.

ఈసారి టెట్ దరఖాస్తు ఫీజును పెంచారు. ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించాలని పేర్కొంది. అంటే ఒక అభ్యర్థి 2 పేపర్లకు పరీక్ష రాస్తే రూ. 2 వేలు పరీక్ష ఫీజుగా చెల్లించాలి. పేపర్ 1 ఏ, పేపర్ 1 బి, పేపర్ 2 ఏ, పేపర్ 2 బి మొత్తం 4 పేపర్లకు టెట్ పరీక్ష ఉంటుంది. ఎన్ని పేపర్లు రాస్తే అన్నింటికీ వేర్వేరుగా ఫీజు కట్టాలి. నోటిఫికేషన్, సమాచార బులెటిన్, పరీక్షల షెడ్యూలు, సిలబస్, అభ్యర్థులకు సూచనలు, అర్హతలు వంటి వివరాలును https://aptet. apcfss.in, http://cse. ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ముఖ్య వివరాలు**

- టెట్‌ను పేపర్-1ఎ, 1బి, పేపర్-2ఎ, 2బిల పేరుతో మొత్తం నాలుగు పేపర్లుగా నిర్వహించనున్నారు.
- పేపర్-1ఎ ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ఉపాధ్యాయులుగా బోధించాలనుకునే వారు రాయాల్సిన పరీక్ష.
- పేపర్-1బి అనేది ఒకటి నుంచి 5వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పనిచేయాలనుకునే వారు రాయాల్సి ఉంటుంది. స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్స్‌లో టీచర్లకు ఈ పేపర్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే ఎన్‌సీటీఈ నిబంధనలకు అనుగుణంగా దీన్ని ప్రవేశ పెట్టారు.

**ఇలా దరఖాస్తు చేసుకోండి....**

- అర్హత గల అభ్యర్థులు మొదటగా అధికారిక వెబ్ సైట్ https://aptet.apcfss.in లోకి వెళ్లాలి.
- Payment అనే ఆప్షన్ పై క్లిక్ చేసి మొదటగా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలి.
- పేమెంట్ ప్రక్రియ పూర్తి అయితే లాగిన్ ఐడీ క్రియేట్ అవుతుంది.
- ఈ లాగిన్ వివరాలతో మీ దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.
- ఫొటో, సంతకంతో పాటు కావాల్సిన పత్రాలను అప్ లోడ్ చేయాలి.
- సబ్మిట్ బటన్ పై నొక్కి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయవచ్చు.
- ప్రింట్ లేదా డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి అప్లికేషన్ ఫారమ్‌ను పొందవచ్చు. హాల్ టికెట్ల సమయంలో అప్లికేషన్ నెంబర్ అవసరపడుతుంది.

- పేపర్-2ఎ ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్‌గా బోధించాలనుకునే వారు ఉత్తీర్ణత సాధించాల్సిన పేపర్.
- పేపర్-2బి ఆరు నుంచి 8వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌గా బోధించాలనుకునే వారు అర్హత సాధించాల్సి ఉంటుంది.
- లాంగ్వేజ్ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు సదరు లాంగ్వేజ్ ఆప్షనల్ సబ్జెక్టుగా బ్యాచిలర్ డిగ్రీ లేదా బ్యాచిలర్ ఆఫ్ ఓరియెంటల్ లాంగ్వేజ్ ఉత్తీర్ణులవ్వాలి. లేదా సంబంధిత లాంగ్వేజ్‌లో పీజీ ఉత్తీర్ణతతో పాటు లాంగ్వేజ్ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు లేదా సదరు లాంగ్వేజ్ మెథడాలజీతో బీఈడిలో ఉత్తీర్ణత తప్పనిసరి.

**పరీక్ష విధానం:**

- ఏపీ టెట్ పరీక్షను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు. రోజుకు రెండు సెషన్లలో ఉంటుంది. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు ఉంటుంది. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలను ఎంపిక చేశారు. రాష్ట్రం బయట ఉన్నవారి కోసం సెంటర్లను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నారు.



పరీక్ష ఫీజు: రూ.1000.

దరఖాస్తువిధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**సిలబస్, పరీక్షా విధానం**

- టెట్ పేపర్1ఎ, 1బి, పేపర్2ఎ, 2బిలను 150 మార్కులకు నిర్వహిస్తారు.
- అన్ని పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2:30 గంటల సమయం అందుబాటులో ఉంటుంది.
- ఏపీ టెట్‌లోని అన్ని పేపర్లలోనూ అభ్యర్థులు తప్పనిసరిగా కనీస ఉత్తీర్ణత మార్కులు పొందాలి. ఒక్కసారి అర్హత సాధిస్తే జీవిత కాలంపాటు సంబంధిత సర్టిఫికెట్ తో డీఎస్సీ రాయవచ్చు.
- టెట్ లో మార్కులకు డీఎస్సీలో వెయిటేజ్ ఉంది. 20 శాతం మార్కులు డీఎస్సీలో యాడ్ అవుతాయి. టెట్ ,డీఎస్సీ రెండింట్లో వచ్చిన మార్కుల ఆధారంగా తుది జాబితాను రూపొందించి ఫలితాలను విడుదల చేస్తారు.

**విభాగాలు మార్కుల వివరాలు...**

**పేపర్-1ఎ, -1బి :**

- పేపర్-1ఎ, పేపర్-1బిలను అయిదు విభాగాల్లో 150 మార్కులకు నిర్వహిస్తారు.

**చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ:** లాంగ్వేజ్-1, లాంగ్వేజ్-2, మ్యాథమేటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ సబ్జెక్టులు ఉంటాయి. ఒక్కో విభాగం నుండి 30 ప్రశ్నలు చొప్పున మొత్తం 150 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. లాంగ్వేజ్-1 సబ్జెక్ట్ కింద తెలుగు, ఉర్దూ, హిందీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, తమిళం, గుజరాతీ లాంగ్వేజ్‌లను ఎంచుకోవచ్చు.

**పేపర్-2ఎ :**

ఈ పేపర్‌లో నాలుగు విభాగాలు ఉంటాయి. చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-1 : 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-2, ఇంగ్లీష్ : 30 ప్రశ్నలు - 30 మార్కులు, సంబంధిత సబ్జెక్ట్ : 60 ప్రశ్నలు-60 మార్కులకు పరీక్ష ఉంటుంది. మొత్తం 150 ప్రశ్నలు - 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. నాలుగో విభాగంగా నిర్వహించే సంబంధిత సబ్జెక్ట్ విషయంలో... మ్యాథమాటిక్స్ & సైన్స్ టీచర్స్ అభ్యర్థులు మ్యాథ్స్ & సైన్స్ విభాగాన్ని, సోషల్ టీచర్లు సోషల్ స్టడీస్ విభాగాన్ని, లాంగ్వేజ్ టీచర్లు సంబంధిత లాంగ్వేజ్‌ను ఎంచుకొని పరీక్ష రాయాలి.

**పేపర్-2బి :**

పేపర్-2బిని కూడా పేపర్-2ఎ మాదిరిగా నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. మొదటి మూడు విభాగాలు పేపర్-2ఎ లోనివే ఉంటాయి. నాలుగో విభాగంగా డిజేబిలిటీ స్పెషలైజేషన్ సబ్జెక్ట్ & పెడగాజీ ఉంటుంది. ఈ విభాగంలో 60 మార్కులకు - 60 ప్రశ్నలతో పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం నాలుగు విభాగాలు కలిపి 150 ప్రశ్నలతో 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. నాలుగో విభాగంలో అభ్యర్థులు తాము స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులో చదివిన సబ్జెక్ట్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. అన్నిపేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2.30 గం.ల సమయం ఉంటుంది.

**అర్హతలు ....**

- టెట్ పేపర్1-ఎకు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు డిప్లమా ఇన్ ఎడ్యకేషన్ ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్ 1-బికు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు స్పెషల్ ఎడ్యకేషన్‌లో డిప్లమా ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్ 2-ఎ కు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతలో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్2-బికు 50శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతలో పాటు స్పెషల్ ఎడ్యకేషన్‌లో బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలకు http://cse.ap.gov.inవెబ్‌సైట్ చూడండి.

**టెట్‌లో అర్హత సాధించాలంటే....**

టెట్‌లో అర్హతకు ఓసీ అభ్యర్థులు 60శాతం (90 మార్కులు) బీసీ అభ్యర్థులు 50శాతం (75 మార్కులు), ఎస్సీ,ఎస్టీ,పీహెచ్ అభ్యర్థులు 40శాతం (60 మార్కులు) సాధించాలి.

- డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.
- టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు.
- ఇతర వివరాలు, సందేహాలకు ఈ కింది హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి.

8121947387, 8125046997, 7995649286, 7995789286, 9963069286, 6281704160

**మంచి మార్కులకు సూచనలు:**

- చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజిలో ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, శిశువు విద్యా ప్రణాళిక, బోధన పద్ధతులు, మూల్యాంకనం, నాయకత్వం, గైడెన్స్, కౌన్సెలింగ్ గురించి అధ్యయనం చేయాలి.
- లాంగ్వేజ్-1లో స్కూలుస్థాయిలో తెలుగుసబ్జెక్ట్ పుస్తకాలతో పాటు తెలుగు బోధన పద్ధతులను చదవాలి.
- ఇంగ్లీష్‌లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ఆర్టికల్స్, డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్ స్పీచ్, డిగ్రీస్ ఆఫ్ కంపారిజన్, వొకాబులరీ.. మొదలైన అంశాలపై అవగాహన తో చదవాలి.
- మ్యాథమేటిక్స్& ఎన్‌విరాన్‌మెంటల్ స్టడీస్ కు పేపర్-1 లో ప్రాథమిక అంశాలపై ఒకటి నుండి అయిదో తరగతి స్థాయి వరకు, పేపర్-2లో మ్యాథ్స్, సైన్స్ ప్రశ్నల క్లిష్టత ఇంటర్ స్థాయిలో ఉంటుంది. ఎన్విరాన్‌మెంటల్ పేపర్‌లో సైన్స్‌తోపాటు సమకాలీన అంశాలపైనా ప్రశ్నలు ఉంటాయి.
- సైన్స్‌కు పేపర్-2 కోసం ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలుచదవాలి.
- సోషల్ స్టడీస్ ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలను చదవాలి. సివిక్స్‌కు సంబంధించి తాజా అంశాలు చదవాలి.
- మెథడాలజీ విభాగంలో ప్రధానంగా బోధనా పద్ధతులు, టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎమ్), బోధన ఉద్దేశాలు, విలువలు, లక్ష్యాలను చదవాలి. పేపర్-1,పేపర్-2లో సిలబస్ అంశాలు ఒక్కటే అయినా, వాటి క్లిష్టత స్థాయిలో తేడా ఉంటుంది. దీన్ని గుర్తించి ప్రిపరేషన్ చేయాలి.
- గత ప్రశ్నాపత్రాలను సాధించటం ద్వారా ఏఏ అంశాలలో ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయో తెలుస్తుంది. దీనికనుగుణంగా ప్రిపరేషన్ మలుచు కోవాలి.
- ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తే విజయం మీదే..!

**ఏపీ టెట్ 2025 ముఖ్య తేదీలు:**

- ఏపీ టెట్ నోటిఫికేషన్ 24-10-2025.
- దరఖాస్తులు ప్రారంభం 24-10-2025
- దరఖాస్తులకు తుది గడువు 23-11-2025
- టెట్ మాక్ టెస్ట్ విడుదల తేదీ 25-11-2025
- హాల్ టికెట్లు డౌన్‌లోడ్ తేదీ 03-12-2025
- టెట్ ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ 10-12-2025 నుంచి రెండు సెషన్స్‌లో
- టెట్ ప్రాథమిక కీ 2-1-2026 న విడుదల చేస్తారు. ఈ కీపై అభ్యంతరాలను 9-1-2026 వరకు స్వీకరిస్తారు.
- టెట్ తుది కీని 13-1-2026 న రిలీజ్ చేస్తారు.
- 19-1-2026న టెట్ తుది ఫలితాలు విడుదల చేస్తారు.

# ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ఆధ్వర్యంలో డీఎస్పీ ప్రమోద్ చేతుల మీదుగా స్వెటర్లు పంపిణీ

**ఆళ్లగడ్డ మేజర న్యూస్ :** స్థానిక చింతకుంట రహదారిలోని బాలసదంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డి.ఎస్.పి ప్రమోద్ చేతుల మీదుగా అనాధ విద్యార్థులకు ఆదివారం స్వెటర్లుపంపిణీ చేశారు. బాలసదంలోని 45 మంది అనాధ పిల్లలకు దాదాపు 20 వేల రూపాయల విలువగల స్వెటర్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలేపల్లి సత్యనారాయణ, సెక్రెటరీ బైసాని రవి ప్రకాష్, ఇన్నర్


స్వెటర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వీల్ ప్రెసిడెంట్. కవిత, సెక్రెటరీ బైసాని ఉమామహేశ్వరి,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దేవిశెట్టి హరీష్ బాబు, సభ్యులు శబరీష్ సత్యం, మల్లేశ్వర్ రెడ్డి, బాలిరెడ్డి, మా టీవీ ప్రసాద్, టి.ఎం. సి వేణుగోపాల్, లాయర్ సుబ్బారెడ్డి మరియు ఇన్నర్ వీల్ చార్టెడ్ ప్రెసిడెంట్ గాయత్రి దేవి, సభ్యులు గీత , మాధవి, స్వర్ణ పాల్గొన్నారు, ఈరోజు ముఖ్య స్పాన్సర్గా శబరిష్ సత్యం, స్పాన్సర్లుగా డాక్టర్ వరప్రసాద్, ధనలక్ష్మి సత్యం, టీఎం సీ వేణుగోపాల్ మరియు ఇన్నర్ వీల్ సభ్యురాలు హెడ్మాస్టర్ మాధవి మేడం సహకరించినట్లు రోటరీ క్లబ్ బృందం తెలిపారు.

# అంగన్వాడీల జీతాలను పిఆర్సికి లింక్ చేయాలి

**ఏపి అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్**

**వెల్దుర్తిరూరల్, మేజర్న్యూస్‌:** గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడిల జీతాలను పిఆర్సికి లింక్ చేయాలని మూడు అంగన్వాడి సంఘాల రాష్ట్ర నాయకురాలు, నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ జీతాల పెంపు, గ్రాట్యూటీ అమలు తదితర సమస్యల పరిష్కారం కొర్కై డిసెంబర్ 12వ తేదిన మూడు అంగన్వాడి సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిస్తున్నామన్నారు. రాష్ట్ర అంగన్వాడి రంగంలో ఒక నూతన అద్యాయానికి 2023 నాంది పలికిందని, సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు అనుబంధం గల మూడు అంగన్వాడి సంఘాలు ఐక్య ఉద్యమానికి శ్రీకారం చుట్టామన్నారు. జీతాలతో సహ దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై 2023 సెప్టెంబర్ 25వ తేదిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేశామన్నారు. ప్రభుత్వం నుండి పరిష్కారం రానందున డిసెంబర్ 12వ తేది నుండి మూడు సంఘాల ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించి 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె సాగించామన్నారు. అయితే జీతాల పెంపు, గ్రాట్యూటీ పలు రకాల యాప్లు వంటి సమస్యలు ఇంకా పెండింగ్లో ఉన్నాయని, వాటిని సాధించుకునేందకు సంఘాలు మరోసారి ఐక్య ఉద్యమానికి సిద్దం అవుతున్నామన్నారు. అందులో భాగంగా ఏపి అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి కె.సుబ్బారవమ్మ, ఏపి ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు విఆర్.జ్యోతిలు ఒకప్రకటన ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు.

# పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వైవి .రమణయ్య

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వైవి రమణయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాల రామకృష్ణ పిజి కళాశాలలో పిఆర్టియు జిల్లా కార్య నిర్వాహకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారన్నారు. జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్


రమణయ్యను అభినందిస్తున్న దృశ్యం

రామ్ పక్కిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవి రమణ పాల్గొన్నరన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి వారిని ఓపిఎస్ విధానంలోకి తీసుకొని రావాలని, 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలన్నారు. 1998..2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 2011 కంటే ముందు నియమింపబడ్డ ఉపాధ్యాయులకు టెట్ నుంచి పూర్తి మినహాయింపు ఇవ్వాలని ఇందుకు తగిన కార్యచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు.

# అటల్ – మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేయండి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** అటల్ – మోదీ సూపరిపాలన యాత్ర ను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం బిజెపి అసెంబ్లీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి కో–కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, మండల అధ్యక్షుడు కరణం నరేష్ అధ్యక్ష తన వహించారు. రాబోయే అటల్ జీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహంచాలని దిశ నిర్దేశం చేశారు. అలాగే ఈనెల 12వ తేదిన కర్నూలులో అటల్ బీహారి వాజ్పేయి విగ్రహావిష్కరణకు పత్తికొండ నుండి పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. ఈ యాత్ర కీలక మైలు రాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హుసేనప్ప యాదవ్, బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ చారి, కౌన్సిలింగ్ మెంబర్ పూన మల్లికార్జున, మాజీ స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ దండి మల్లికార్జున,


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

కిసాన్మోర్చ అసెంబ్లీ ఇంచార్జ్ సిసి రంగన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి మలేకార్ వీరేష్, జిల్లా ఉపాధ్యక్షులుబ్రహ్మయ్య, గోరంట్ల కరణం చంద్రన్న, గోపాల్, తుగ్గలి రామాంజి, లక్ష్మన్న, దేవకుంట రామాంజి, పాల్గొన్నారు.

# సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయాలి

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :**


రాష్ట్ర సహధ్యక్షులు దస్తగిరిరెడ్డి

పల్నాడు జిల్లా గణపవరం పీహెచ్సిలో పనిచేస్తున్న సిబ్బందిని మూకుమ్మడిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సస్పెండ్ చేయడాన్ని స్థానిక ఏపీ ఎన్జిఓ అసోసియేషన్ రాష్ట్ర సహధ్యక్షులు దస్తగిరిరెడ్డి తీవ్రంగా ఖండించారు. స్థానిక ఎన్జిఓ కార్యాలయంలో మాట్లాడుతూ పిహెచ్సికి తగిన వసతులు కల్పించకుండా ఈ చర్యను తీసుకోవడాన్ని మంచిది కాదని అది ఉద్యోగుల ఆత్మ ధైర్యాన్ని దెబ్బతీస్తుందని ఆయన అన్నారు. పిహెచ్సికి తగిన వసతులు కల్పించమని ఎన్నిసార్లు తెలిపినా స్పందన లేదన్నారు ఉద్యోగులు కొంతమంది సెలవుల్లో ఉన్నారని ఆ విషయం కూడా గమనించుకోకుండా సిబ్బందిని సస్పెండ్ చేయడం అన్యాయం అన్నారు. తక్షణమే విధుల్లోకి తీసుకుని తరువాత తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# దేవనగర్లో రోడ్డు పనులను పరిశీలించిన ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణంలోని దేవనగర్లో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పరిశీలించారు. నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు రోడ్డును మరో 20 అడుగులు పొడిగించాలని అధికారులను కోరారు.


పనులను పరిశీలిస్తున్న ఫిరోజ్

# చికిత్స పొందుతూ వివాహిత మహిళ మృతి



**వెల్దుర్తిరూరల్, మేజర్న్యూస్‌:** మండల పరిధిలోని లక్ష్మినగరం గ్రామానికి చెందిన కురవ సుహాసిని(28) భార్యభర్తల నడుమ ఏర్పడిన చిన్నపాటి గొడవ కారణంగా కురవ సుహాసినీ శనివారం రాత్రి పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటీన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందినట్లు సమాచారం. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు, భర్త చంద్రశేఖర్ ఉన్నారు.

# మస్జిద్ రెవెన్యూ భూ సమస్యలను పరిష్కరిస్తాం

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణంలోని దేవనగర్ ప్రాంతంలోని నూరాని మస్జిద్ ప్రాంతముస్లింల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా దేవనగర్, వీసీ కాలనీ ప్రాంతాలకు చెందిన నూరాని మస్జిద్, అబూబకర్ మస్జిద్, ఇనాముల్ హసన్ మస్జిద్,


మస్జిద్ సమస్యలపై మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

అక్సమస్జిద్, మోమిన్ మస్జిద్ తదితర 5 మస్జిద్ల కమిటీ సభ్యులు తమ మస్జిద్లకు సంబంధించిన రెవెన్యూ శాఖ భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. వారి సమస్యలను విన్న ఫిరోజ్ వెంటనే స్పందించి సంబంధిత ఆర్డీవోకు టెలిఫోన్ ద్వారా సమాచారం అందించారు. మస్జిద్లకు సంబంధించిన రికార్డులను త్వరితగతిన పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ముస్లిం సమాజం తరపున 5 మస్జిద్ కమిటీ సభ్యులు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చేస్తున్న కృషికి ఆయనను అభినందించారు. ఈకార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి, మాజీ కౌన్సిలర్ మిద్దె హుశేని, అహమ్మద్ హుశేన్, బుగ్గరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడితే జరిమాన తప్పదు


ప్లాస్టిక్ కవర్లు చూపుతున్న పంచాయితీ సిబ్బంది

**బనగానపల్లెరూరల్మేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలో నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగింది. ఈ విషయాన్ని పంచాయితీ అధికారులు ఎన్నో పర్యాయాలు వ్యాపారులను హెచ్చరించడంతోపాటు అతిక్రమించిన వారిపై జరిమానా కూడా విధించారు. అందులో భాగంగా ఆదివారంనాడు ఆర్టీసీ బస్టాండు సమీపంలోని సీతామాలక్ష్మి హోటల్ నందు ప్లాస్టిక్ కవర్లు వాడుతున్నారే సమాచారం రావడంతో బనగానపల్లె డిప్యూటీ ఎంపిడిఒ బాలాంజనేయులు, పంచాయితీ సిబ్బందిని అక్కడికి పంపి ప్లాస్టిక్ను వాడుతున్నారని రుజువు కావడంతో వారికి జరిమాన విధించారు.

# వక్ఫ్బోర్డు మస్జిద్ ఆన్లైన్ గడువు పెంచడం పట్ల హర్షం



**ఆదోని, మేజర్న్యూస్ :** వక్ఫ్బోర్డు మస్జిద్ దర్గా స్మశానం, ఆశీర్ఖాన్ సుప్రీం కోర్టు 3నెలలు గడువు పెంచడం పట్ల జిల్లా వక్ఫ్బోర్డుమెంబర్, మాజీ కౌన్సిలర్ నథాడ్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, ఆఖరి తేది డిసెంబర్ 5వ తేది ఉన్న వక్ఫ్బోర్డు ఆస్తులను కాపాడాలని, మస్జిద్ ఉమ్మిదు పోర్టల్లో ఆన్లైన్ పెండింగ్ ఉన్న సమయం కావాలని కోరగా, 3నెలలు పెంచడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోడీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్‌కు సన్మానం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కడప పట్టణంలోని ఖూన్ కా రిస్తా చారిటబుల్ ట్రస్ట్ 10వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాతలను గౌరవించే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజానికి అవసరమైన సమయంలో నిరంతరం రక్తదాన సేవలు అందిస్తూ పలువురి ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తులను



సన్మానం నిర్వహిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో సన్మానించారు.ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన “ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్” అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్ సేవలను ప్రత్యేకంగా గుర్తించిన ట్రస్ట్ నిర్వాహకులు ఆదివారం ఘనంగా ఆయనను సన్మానించారు. గత అనేక సంవత్సరాలుగా రక్తదాన శిబి రాల నిర్వహణ, యువతను ప్రేరేపించడం, అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా కృషి చేయడంలో ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు సేవా సంస్థల ప్రతినిధులు, రక్తదాతలు, సామాజిక కార్యకర్తలు, యువత పాల్గొని మహమ్మద్ హుస్సేన్ అభినందించారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– సింగిల్ విండో ఛైర్మెన్ షాబుద్దీన్**
**– ఘనంగా 66వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సమాజంలో దివ్యాంగులు చిన్నబోకుండా ఉండేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని దివ్యాంగుల సంక్షేమాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుంది సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ అన్నారు. ఆదివారం 66వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల పట్టణ అధ్యక్షులు జిలాని ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ హాజరై కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ మాట్లాడుతూ దివ్యాంగులంటేనే సమాజంలో చిన్న చూపుకు గురవుతూ అవమానాలను ఎదుర్కోవడం జరుగుతుందని, అలాంటి అవమానాలను అధిగమించి మొక్కోని ధైర్యంతో దివ్యాంగులు ముందుకు సాగేలా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా భరోసా నిస్తుందని అన్నారు. అంగవైకల్యం దేనికి అడ్డుకాదని ప్రతి ఒక్క దివ్యాంగుడు ఆత్మసంకల్పంతో ముందుకు సాగితే సాధించనిదంటూ లేదన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 7 సంక్షేమ పథకాలతో అండగా నిలిస్తే శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అవి అసక్రమంగా అమలై ప్రతి దివ్యాంగుడికి అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. దివ్యాంగులు నేడు అన్ని రంగాల్లో రానిస్తున్నారని, ఎందులోను మేము తీసిపోమనే ధైర్యంతో ముందుకు సాగుతుండగా కూటమి ప్రభుత్వం వారికి ప్రత్యేక సంక్షేమ పథకాలతో మరింత ధైర్యాన్ని నింపిందని, దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీఠ వేసిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తెస్తే ఎమ్మెల్యే బుడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, దివ్యాంగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు ప్రసాద్‌రావు, నాయకులు ఓబులేసు, మైనార్టీ నాయకులు మోమిన్ ఇబ్రహీం, కలిలుల్లా, మోటర్ షఫివుల్లా, ఎన్ఎస్ ఆశం, దివ్యాంగుల రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, ఉపాద్యక్షులు చెన్నయ్య, కలిముల్ల, ముర్తుజా, రమణ, శివ ప్రసాద్, కరీంబాష తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న సింగిల్ విండో ఛైర్మన్ షాబుద్దీన్

# గౌరు చరితరెడ్డిని విమర్శించే అర్హత వైసిపి నాయకులకు లేదు

**:– ప్రజలను రెచ్చగొట్టి మాపై బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి:– టిడిపి మండల నాయకులు**



మాట్లాడుతున్న టిడిపి మండల నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని విమర్శించే అర్హత వైసిపి నాయకులకు లేదని టిడిపి మండల నాయకులు అన్నారు. ఆదివారం ఓర్వకల్లులో టిడిపి మండల కన్వినర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హుస్సేనాపురం సొసైటీ ఛైర్మన్ పాలకొల్లు సుధాకర్ రెడ్డి, మాజీ మండల కన్వినర్ గోవిందరెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు విజేయుడు, పూడిచెర్ల సూరరాజన్న, విద్యార్థి సంఘం నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వారి తనయుడు శివ నరసింహా రెడ్డి కర్నూలులోని వారి నివాసంలో యువత మేలుకో పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేసుకుని జనాలను రెచ్చగొట్టి మాపై బురద జల్లే రాజకీయాలు చేశారని వాటిని మానుకోవాలన్నారు. అందులో గౌరు చరితారెడ్డిని విమర్శించారని గౌరు చరితారెడ్డిని విమర్శించే ముందు మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. మండలంలో టిడిపి ప్రభుత్వంలోనే విమానాశ్రయం, స్టీల్‌ప్లాంట్, ఉర్దూ యూనివర్సిటీలతో పాటు ఇంకా కొత్త పరిశ్రమలు వచ్చాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో గౌరు చరితారెడ్డి ముందుంటున్నారని గతంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాణ్యం మండలంలో పిన్నాపురంలో రైతులకు కాంపొజిషన్ తక్కువ వచ్చేలా వారిని ఒప్పించింది మీరు కాదా, మీరు బినామీల పేరుతో వందల ఎకరాలను దోచుకుని డబ్బులు తిన్నది మీరు కాదా..మీ కుటుంబ సభ్యులకు మాత్రమే కాంట్రాక్టులు అప్పజెప్పి వర్గపోరుతో గ్రామాల్లో మీ నాయకుల మధ్య గొడవలు పెట్టి రాజకీయాలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఈ విషయాలన్నీ కర్నూలు నగరంలోని రాజధాని సర్కిల్‌లోనే ప్రజల ముందు చర్చించడానికి మేము సిద్ధం మీరు సిద్ధమా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా త్వరలో రాబోతున్నామని మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిల ఆధ్వర్యలలో నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి పరుగులు పెడుతుందని మేము అభివృద్ధితో ప్రజల వద్దకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని మరి మీరు ఏ విధంగా ముందుకు వస్తారో రండి మీరు భయపెడితే భయపడడానికి ఎవరూ లేరన్నారు. గౌరు కుటుంబాన్ని విమర్శించే అర్హత మీకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నన్నూరు సొసైటీ ఛైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ఓర్వకల్లు సొసైటీ ఛైర్మన్ సుధాకరయ్యా, రాంభూపాల్ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, చింతలపల్లె, సర్పంచ్ వెంకటరమణ, ఆకుల మహేష్, పూడిచెర్ల, పుల్లారెడ్డి సర్కార్, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కరవు

**– అవస్థలు ఎదుర్కొంటున్న విద్యార్థులు**
**– దోమల బెడదతో హాస్టల్ విద్యార్థుల ఆర్తనాదాలు**
**– పనిచేయని సిసి కెమెరాలు**



తిమ్మాపురం ఆదర్శ పాఠశాల

**మహానంది, మేజర్ న్యూస్ :** మహానంది మండలంలోని తిమ్మాపురం గ్రామ పొలిమేరలో ఉన్న ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థుల అవస్థలు వర్ణణాతీతంగా ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యకు, వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే అందుకు విరుద్ధంగా తిమ్మాపురం ఆదర్శ పాఠశాల ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రంగా ఉండటం, సరైన దారిలేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పాఠశాలకు వెళ్లిన విద్యార్థులకు మరుగుదొడ్లు సరిగాలేక దుర్వాసనలు వెదజల్లుతూ విద్యార్థులు బాత్‌రూమ్‌లకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఆడపిల్లల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ గదులలో ఉన్న విద్యార్థులు దోమల బెడదతో అవస్థలు పడుతున్నారంటూ ఆరోపిస్తున్నారు. రక్షణ సరిగా లేదని సిసి కెమెరాలు సైతం సరిగా పనిచేయడం లేదంటూ ఆరోపణలు చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన మండల స్థాయి అధికారి ఆ పాఠశాల వైపు తొంగిచూడరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నెలసరి వేతనాలు చెల్లిస్తున్నా అవి తీసుకుని జల్సాలు చేస్తున్నారే తప్ప తమ పిల్లలను కార్పోరేట్ స్కూల్స్‌లో చదివించుకుంటూ ఉన్నత స్థాయిలకు చేర్చుకుంటున్నారని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వసతులు కల్పించాలన్న ఆలోచన అధికారులకు రాలేదా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో పాలన సరిగా లేదని తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. పర్యవేక్షణ లోపంతో మరుగుదొడ్లను శుభ్రం చేసే నాదుడేలేడంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీస మరమ్మత్తులు నోచుకోని పరిస్థితి పాఠశాలలో నెలకొందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షణ చేసి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి వసతులు కాకపోయినా కనీస వసతులు కల్పించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



అసభ్యకరంగా ఉన్న మరుగుదొడ్లు

# క్రీడాభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చ



క్రీడా అభివృద్ధికి తీసుకోవాల్సిన విషయాలపై చర్చిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్‌లోని నాయక్ టీ స్టాల్ వద్ద నంద్యాలకు చెందిన యువ డాక్టర్లు, వ్యాపారస్తులు, ప్రైవేట్ ఉద్యోగులతో కూడిన ఆర్‌కే యూత్ టీం సభ్యుల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ఆత్మీయంగా ముచ్చటించి వారితో కలిసి టీ సేవించారు. అనంతరం నంద్యాల పట్టణ అభివృద్ధి, క్రీడాభివృద్ధి, మౌళిక వసతులతో కూడిన క్రీడా మైదానాల అభివృద్ధి తదితర అంశాలపై యువత నుంచి పలు సూచనలు స్వీకరించారు. ఈ విలువైన సూచనలను మంత్రి ఫరూక్ దృష్టికి తెచ్చి అవి అమలు అయ్యేలా కృషి చేస్తామని నంద్యాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళ్లేందుకు యువతను భాగస్వామ్యం చేస్తూ వారి సలహాలు, సూచనలనుపరిగణలోకి తీసుకుని పనిచేస్తామనితెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బద్రీష్, ఆరవేటి రఘు, రమేష్‌బాబు, కిషోర్, ఆడిటర్ భరత్, రవికుమార్, మనోజ్, ఉపేంద్ర, సురేంద్ర, జగన్, రంగప్రసాద్, మధుసాయి, బింగుమళ్ల శ్యాంసుందర్‌గుప్త, గోవిందునాయుడు, కామిని మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డు మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** క్రెడిట్ కార్డు వినియోదారులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల క్రెడిట్ కార్డుల యజమానులు తమ లిమిట్ పెంచుతామని చెప్పి ఫోన్‌లో ఓటిపి కార్డు నెంబర్, సివివి, ఇతర వ్యక్తిగత వివరాలు అడిగే కాల్స్ వస్తున్నాయని వీటి వల్ల భారీగా నష్టాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వాస్తవంగా బ్యాంకులు ఎప్పుడు కూడా ఓటిపిలు, పాస్‌వర్డులకు ఫోన్ చేయడం ఉండదని గుర్తు చేశారు. గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే లిమిటెడ్ పెంపు, కార్డు అప్‌గ్రేడ్ అంటూ వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని ఆయన సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

# పెన్షన్ ఇచ్చి ఆదుకోండి మహాప్రభో..!!

**చాగలమర్రి: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సిఎంగా అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంలో కొత్త పించన్ దారులకు, రీ వెరిఫికేషన్‌లతో దివ్యాంగులకు దిక్కు లేకుండా పోయింది.మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన గడ్డం శివరామిరెడ్డికి షుగర్ వ్యాధితో కుడి కాలికి ఏడాదిన్నర క్రితం గ్యాంగ్రీన్ సోకి వైద్యులు కాలును మోకాలి వరకు తొలగించారు. దీంతో భాదిత శివరామిరెడ్డి సదరం క్యాంపుకు వెళ్ళగా వైద్యులు 73% వికలత్వం నమోదు చేసి, సర్టిఫికెట్ను మంజూరు చేశారు. అయితే ప్రభుత్వం అందజేస్తున్న వికలాంగుల సాంఘిక సంక్షేమ పెన్షన్కు అర్హత ఉన్న శివారెడ్డికి ప్రభుత్వ అధికారులు పెన్షన్ మంజూరు చేయక పోవడంతో అతని కుటుంబం దైన్య స్థితిలో ఉంది. అరకొరగా ఉన్న కొద్దిపాటి భూమిని ఇద్దరు కూతుర్ల పెళ్ళిళ్ళకు, అతని చికిత్సకు విక్రయించారు. ప్రస్తుతం భార్య కూలీ పనికి వెళితే తప్పా పూట గడవని పరిస్థితి ఉంది. షుగర్ వ్యాధి కంట్రోల్ కాకపోవడం వలన, ఏడమ కాలికి కూడా. గ్యాంగ్రిన్ సోకి పాదానికి గాయం కావడంతో చికిత్స పొందటానికి ఆర్థిక స్థోమత లేక పోవడం వలన చేసేదేమి లేక రోజు రోజుకు పరిస్థితి విషమిస్తుందని భార్య గడ్డం శ్రీలత బోరున విలపిస్తోంది. ఇప్పటికైనా అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి దివ్యాంగ పెన్షన్ మంజూరు చేసి మా కుటుంబాన్ని ఆదుకోండి మహాప్రభో అంటూ వేడుకుంటున్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజల రక్షణ కోసం, ప్రజల్లో భరోసా కల్పించేందుకు కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. ఎస్పీ సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ 3వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎంఎస్ నగర్, వెంకటాచలం కాలనీ, ఆత్మకూరు డివిజన్‌లోని బ్రాహ్మణకొట్కూరు పరిధిలో, తదితర పోలీసు స్టేషన్‌ల పరిధిలో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని 21 మోటర్ సైకిళ్లు, 14 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు సోదాలు నిర్వహించారు. అలాగే రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, అనుమానితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించి కౌన్సిలింగ్ ఇచ్చారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.



కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు